ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ, మచిలీపట్నంలో సర్పంచులు, కార్యదర్శులను సత్కరిస్తున్న కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, పి.రాజాబాబు తదితరులు

పంచాయతీలే ప్రగతికి పట్టుగొమ్మలు

ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు ఢిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : గ్రామాలే ప్రగతికి పట్టుగొమ్మలని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో, మచిలీపట్నంలోని కలెక్టరేట్ స్పందన సమావేశపు మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. విజయవాడలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమారులు ముఖ్య అతిధిగా హాజరై ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గ్రామాలు అభివద్ధి చెందడం ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని చెప్పిన బాపూజీ మాటలు అక్షర సత్యమన్నారు. 1992లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయితీ రాజ్ సంస్థాగతీకరణతో అట్టడుగు వర్గాల అధికార వికేంద్రీకరణ చేసిన కీలక ఘట్టం రోజైన ఏప్రిల్ 24ను జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. జిల్లా , రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన ఉత్తమ

(మిగతా 6లో)

ఆర్‌బికెకు రైతులు తాళం

ధాన్యం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - ఉయ్యూరు : కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం ముదునూరులోని రైతుభరోసా కేంద్రానికి సోమవారం రైతులు తాళం వేసి నిరసన తెలిపారు. ఆఫ్‌లైన్లో తోలిన ధాన్యాన్ని నెలల తరబడి ఆన్‌లైన్ చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్లో తోలిన ధాన్యానికి ఇప్పటి వరకు డబ్బులు రాలేదని, ఆఫ్‌లైనోల తోలిన ధాన్యాన్ని గడువులోగా ఆన్‌లైన్ చేసే సమయంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది దళారులకు ప్రాధాన్యతనిచ్చి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆందోళన నిర్వహించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బందిని బయటకు పంపి తాళం వేశారు. సమాచారం అందుకున్న తహశీల్దార్ మస్తాన్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతుల సమస్య

ముదునూరు ఆర్‌బికెకు తాళం వేసిన రైతులు

తెలుసుకున్నారు. ఎంత మేర ధాన్యం ఆన్‌లైన్ చేయాలి, ఎంత మంది రైతులు ఉన్నారు, ఇంకెంత ధాన్యం ఆన్‌లైన్లో తోలాల్సి ఉంది తదితర వివరాలను

(మిగతా 6లో)

జోన్ల కలవరం..!

- మాస్టర్ ప్లాన్‌కు ముడా డ్రాఫ్ట్ నోటిఫికేషన్
- రెడ్‌జోన్లో ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల ఆస్తులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం నగరపాలక సంస్థ, రూరల్ ప్రాంతాల సమగ్రాభివద్ధికి మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ (ముడా) విడుదల చేసిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కలవరం పుట్టిస్తోంది. ప్రైవేటు వ్యక్తులు, సొసైటీల ఆస్తులు సెమీ పబ్లిక్, పబ్లిక్ (రెడ్ జోన్)లో చేర్చడంతో ఆ ఆస్తుల క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా పోతోందని యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలోనే మాస్టర్ ప్లాన్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

మచిలీపట్నం అర్బన్, రూరల్ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఢిల్లీకి చెందిన రాయల్ అసోసియేట్స్ కన్సల్టెన్సీ సంస్థ రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు ముడా డ్రాఫ్ట నోటిఫికేషన్ విడుదల చేసింది. 2051 వరకు ఈ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీనిని రూపొందించినట్లు ముడా అధికారులు చెబుతున్నారు. 400 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పరిధిలో మొత్తం 15 జోన్లుగా మాస్టర్ ప్లాన్‌లో వర్గీకరించారు. ప్రధానంగా హౌసింగ్, కమర్షియల్, ఇండస్ట్రీయల్, అగ్రికల్చర్, ఆక్వా తదితర ప్రధాన జోన్లు ఉన్నాయి. రహదారుల పక్క 50 అడుగుల వరకు కమర్షియల్ జోన్‌గా మాస్టర్ ప్లాన్లో చూపినందున భవిష్యత్తులో వ్యాపారాల నిమిత్తం షాపుల



ఏర్పాటుకు అనుమతులు అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి కమర్షియల్ జోన్ కింద నివాస గహాలుంటే, వాటిపై అధిక మొత్తంలో ఆస్తి పన్ను చెల్లించాల్సి వస్తుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. పారిశ్రామిక జోన్, వ్యవసాయ జోన్, ఆక్వా జోన్లలో ఎవరైనా ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే అనుమతులు రావడం కష్టంగా మారుతుంది. రెసిడెన్షియల్ జోన్ ప్రాంతంలోనే ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఉంటుంది.

రెడ్‌జోన్లో ప్రైవేటు ఆస్తులు

సొసైటీలు, మత సంస్థల ఆస్తులను సెమీ పబ్లిక్, పబ్లిక్ ఆస్తుల్లో (రెడ్‌జోన్) చేర్చారు. ఈక్రమంలోనే కొందరు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు సైతం ఈజోన్లోకి చేర్చారు. లక్ష్మణపురంలో 1.60 ఎకరాల స్థలం, బైరాగిపాలెంలోని 70 సెంట్ల భూమితోపాటు పలు ప్రాంతాల్లోని ఇతరుల ప్రైవేటు ఆస్తులను రెడ్ జోన్లోకి చేర్చారు. పబ్లిక్, సెమీ పబ్లిక్ ఆస్తులుగా చూపారు. దీంతో ఈ జోన్ పరిధిలోని భూముల క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా పోతోందని యజమానులు ఆందోళన చెందుతున్నారు.

తుది నోటిఫికేషన్ మార్పులపై ఆసక్తి

డ్రాఫ్ట మాస్టర్ ప్లాన్‌పై ముడా మే తొమ్మిది వరకు అభ్యంతరాలను స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు ఇప్పటికే మాస్టర్ ప్లాన్ సమస్యపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ముడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్స్‌లో అభ్యంతరాలకు సంబంధించిన పత్రాలను వేస్తున్నారు. వీటిని పరిశీలించి తుది నోటిఫికేషన్లో ముడా ఎటువంటి మార్పులు చేర్పులు చేస్తుందనేది ఆసక్తిగా మారింది.

వైసిపి, టిడిపి నేతల సవాళ్లు

- తిరువూరులో ఉద్రిక్తత
- శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు బోసుబొమ్మ సెంటర్ వేదికగా నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించుకుందామని వైసిపి, టిడిపి నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకోవడంతో సోమవారం పట్టణంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఆ రెండు పార్టీల నేతల వ్యాఖ్యలతో అప్రమత్తమైన పోలీసులు ముందస్తుగానే

(మిగతా 6లో)

గన్నవరంపై

చింతమనేని వ్యాఖ్యలు

ఎంఎల్‌ఎ వంశీ కార్యాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు

ప్రజాశక్తి - గన్నవరం : "గన్నవరం వచ్చి తొడగొడతా, ఎవరేం పీకుతారో చూస్తా.." అని టిడిపి మాజీ ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. డిఎస్‌పి విజయ పాల్ సోమవారం జారీ చేసిన ఆదేశాల మేరకు గన్నవరం సిఐ కనకారావు నేతత్వంలో ఎస్‌ఐలు శ్రీనివాసరావు, నాగరాజు తమ సిబ్బందితో ఎంఎల్‌ఎ కార్యాలయం ఎదుట భద్రత ఏర్పాటు చేశారు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి నుంచి 10 మంది పోతే మరో 100 మంది వస్తారని, ఒక నాయకుడు పోయినందువల్ల భయపడాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. గన్నవరం టికెట్ కోసం 15 మంది పోటీ పడుతున్నారని, వారిలో ఒకరు రూ.150 కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తనకు ఫోన్ చేసి చెప్పారని పేర్కొన్నారు. అందువల్ల ఎవరి గురించీ భయపడాల్సిన పనిలేదని ఎంఎల్‌ఎ వంశీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. చింతమనేని వ్యాఖ్యలపై వంశీ మండిపడ్డారు. పేకాట, కోడిపందాల రాయుళ్లు రాజకీయ నేతలుగా చలామణి కావడం సిగ్గుచేటన్నారు. అలాంటి వ్యక్తుల మాటలకు తాను విలువ ఇవ్వబోనని అన్నారు. దీనిపై సోమవారం చింతమనేని స్పందిస్తూ తాను గన్నవరం వచ్చి తొడగొడతానని సవాల్ విసిరారు. చింతమనేని వ్యాఖ్యలతో ఉద్రిక్తత ఏర్పడే అవకాశం ఉండడంతో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఎంఎల్‌ఎ కార్యాలయం ఎదుట, ఇతర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవలే గన్నవరంలో వైసిపి, టిడిపి నేతల మధ్య ఘర్షణలు చెలరేగి పరస్పరం కేసులు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గన్నవరంలో ఉద్రిక్తతకు కారణమయ్యారని టిడిపి నేత పట్టాభితో సహా ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. తాజాగా గన్నవరంలో మరోసారి గొడవలు జరుగుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గన్నవరం ఎంఎల్‌ఎ వంశీమోహన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు

ధాన్యం, మొక్కజొన్న కొనాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ధాన్యం, మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం కంభంపాడు రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలు కోసి నెలరోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. వర్షాలు పడి పంటలు కల్లాలోనే తడుస్తూ ఉంటే రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రయివేటు వ్యాపారస్తులకు అతి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం ధాన్యం, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, నాయకులు రావుల రామకష్ణ, కౌలు రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు, రైతులు సత్యనారాయణ, రమేష్, శ్రీను, కృష్ణయ్య, యోహాను తదితరులు పాల్గొన్నారు

జగన్ పాలనలో రాష్ట్రం దివాళా : సౌమ్య

ప్రజాశక్తి-కంచికచర్ల: ముఖ్యమంత్రి జగన్ అవినీతి పాలనలో రాష్ట్రం దివాళా తీసిందని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆరోపించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె స్థానిక గొట్టుముక్కల రోడ్డు, వసంత కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి మీడియా ముందుకు వచ్చి చెప్పటం దేశంలో ఎక్కడా ఇంతవరకు ఎదురు కాలేదన్నారు. దీన్ని బట్టి చూస్తే ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ఖజానాను బొక్కేసినట్లు ప్రజలకు అర్థం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అవినీతి, అరాచక పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు నాయకులు గుత్తరత్నం గుర్రం రామకష్ణ, తాడపనేని లక్ష్మణరావు, గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, వేమ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రాంకో వ్యవస్థాపకులు రామస్వామి జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ర్యాంకో సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పిఎసి రామస్వామి రాజా 129వ జయంతి వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా నిరుపేదలకు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్ సాధుపాటి రాజు, వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, వార్డ్ కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, ఇందుకుపల్లి ఎంపిటిసి చావా నాగేశ్వరరావు, అనుమాల వేదాద్రి, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్లో సోనిక ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆంధ్రప్రదేశ్ చెస్ అకాడమీ నిర్వహించిన అండర్-11 చెస్ టోర్నమెంట్ పోటీలలో కె.ఎల్ రావు నగర్‌లోని

రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని డి. సోనిక ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుండి 23 తేదీలలో పోరంకి గ్రీన్ పబ్లిక్ స్కూల్లో వీరమాచనేని విజయలక్ష్మీ మెమోరియల్ చెస్ టోర్నమెంట్‌ను ఆంధ్రప్రదేశ్ చెస్ అకాడమీ నిర్వహించింది. ఈ పోటీలలో తమ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న డి. సోనిక అండర్-11 లో ద్వితీయ స్థానం సాధించటం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న అండర్-11 చెస్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించటం తమకు గర్వకారణమన్నారు. మరిన్ని పోటీలలో పాల్గొని బహుమతులు సాధించాలని విద్యార్థినిని కొనియాడారు.

ఇంధనాన్ని పొదుపుగా వాడండి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంధనాన్ని పొదుపుగా వాడటం ద్వారా కాలుష్యాన్ని నివారించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్

అఫిషియో సెక్రటరీ అరుణ్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి సక్షం- 2023 (సంరక్షణ క్షమత మహోత్సవం) కార్యక్రమం సోమవారం తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చమురు పరిశ్రమ రాష్ట్ర స్థాయి సమన్వయకర్త సంజయ్‌కుమార్, హెచ్‌పిఎల్ డిజిఎం ఎల్పిజి ఎవి శ్రీనివాసరావు, విజయవాడ ఎల్‌పిజి డివిజనల్ హెడ్ మాధవి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద గల ఉక్కు కళాక్షేత్రం సమీపంలో మజ్జిగను సంగెపు వెంకన్న ఆర్థిక సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, కార్యదర్శి భారత జగన్, సంఘ ప్రముఖులు యేశాల సీతారామమూర్తి, సంగెపు బుజ్జిబాబు, యలదండి శ్రీనివాసరావు, అల్లి కిశోర్, యాపిల్ ల్యాబ్ శ్రీనివాసరావు, సంగెపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 23 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి 23 అర్జీలను స్వీకరించిన మేయర్, వెంటనే అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నగరపాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలలో వారు ఎదుర్కొను ఇబ్బందుల పట్ల అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా, సమస్యలను క్షుణ్ణంగా

అర్జీలు స్వీకరిస్తున్న మేయర్, పక్కన ఇతర అధికారులు

పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో జరిగిన స్పందన కార్యక్రమంలో మూడు అర్జీలు రాగా, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

ప్రజాశక్తి -నందిగామ

నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రమణ ఈవెంట్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రసాద్ ఈవెంట్స్ ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన 'దొరకునా ఇటువంటి సేవ' సంగీత విభావరి అలరించింది. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సంగీత కళాకారులను అభినందించి, ఘనంగా సత్కరించారు. అనునిత్యం కళాకారులను ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న బొబ్బిళ్లపాటి గోపాలకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గరికపాటి నానయ్య, ఎంవై దాసు, పరిటాల రామ కోటేశ్వరరావు, పారుపల్లి హరిబాబు, నెలకుదిటి శివ నాగేశ్వరరావు, బండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలకు క్షీరాభిషేకం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

జాతీయ నేతలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం శక్తినగర్‌లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావు విగ్రహాలను కొందరు స్వల్పంగా ధ్వంసం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సోమవారం ఆ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఉన్నతి కోసం సామాజిక సమానత్వం కోసం వారు ఎంతగానో పోరాడారని గుర్తుచేశారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

సమాజ సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలని ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణనాయక్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్లు సోమవారం కొండపల్లి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఎంపిడివో మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మహబాషా మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్య సాధనకు ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగుల్‌మీరా, మస్తాన్‌వలీ, జాఫర్, సాధిక్ పర్యవేక్షించారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో సాంకేతిక ప్రదర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం వ్యవసాయ కళాశాల విద్యార్థులతో వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన, రైతు సదస్సు డాక్టర్ కెఎల్‌రావు విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త పి.వెంకటసుబ్బయ్య, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఐ.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పంటల విత్తనాలు, పంటల సాగు, దిగుబడి, అనేక ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, రావెప్ ఇన్చార్జి డాక్టర్ ఆర్.మురళీధర్ నాయక్, విస్తరణ విభాగ శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్లు వివిఎస్ నరసింహారావు, డాక్టర్ ఐ.భాస్కరరావు రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, నరసింహారావు, భాస్కరరావు, సర్పంచ్ వెంకటేష్, ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ ప్రెసిడెంట్ బాలసైదా, అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ కె.లక్ష్మి, వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.రాజానరసింహన్, మొక్కల సంరక్షణ శాస్త్రవేత్త రాజశేఖర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ యుగంధర్ పాల్గొన్నారు.

కుటుంబ కలహాల ఫిర్యాదులే అధికం

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ (సిపి) కాంతిరాణాటాటా ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలను ఆదేశించారు. ప్రజాసమస్యల సత్వర పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 18 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 8 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం సంబంధించినవి 5 ఫిర్యాదులు, త్వరితగతిన పరిష్కరించాల్సినవి 5 ఫిర్యాదులు, దొంగాతనంకు సంబంధించినవి ఒక ఫిర్యాదు, ఇతర చిన్న వివాదాలు, సంఘటనలకు సంబంధించి 11 ఫిర్యాదులు మొత్తం 72 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

వృద్ధురాలి మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి-తిరువూరు

జి.కొత్తూరులో పట్టపగలే దొంగల హల్ చల్ చేసి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుర్రాల నారాయణరెడ్డి భార్య నాగేశ్వరమ్మ సాయంత్రం ఇంటి బయట కూర్చొని ఉంది. ఓ యువకుడు వచ్చి మంచినీళ్లు ఇవ్వమని అడిగాడు. పది నిముషాలు అనంతరం అతను వెళ్లటంతో ఆమె ఇంట్లోకెళ్లి మంచంపై పడుకుని టివి చూస్తుంది. దీంతో అతను ఇంట్లోకెళ్లి కండువాను ఆమె నోటిలో కుక్కి మెడలోని మూడున్నర కాసుల నాన్తాడును తెంపుకుని ఉడాయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి ఖర్చులు అందజేత

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు సుందరయ్య కాలనీలో అల్లూరు నాగేంద్రమ్మ కిడ్నీ వ్యాధితో మరణించడంతో మట్టి ఖర్చుల నిమిత్తం ట్రైబల్ శాఖ నుండి రూ.10 వేలు ఇవ్వాల్సి ఉండగా. ఈ విషయాన్నిసిపిఎం నాయకులతో పాటు గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గోపీరాజు తహశీల్దార్ దష్టికి దష్టికి తీసుకెళ్లారు. సోమవారం మృతురాలి భర్తకు కౌన్సిలర్ మోదుగుప్రసాద్, వైసిపి నాయకులు సుందరకుమార్, రవి మట్టిఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అదంజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ ఆధునికీకరణకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

నున్న జడ్‌పి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునికీకరణకు పాఠశాల పూర్వ విద్యార్థి గుంటక సత్యనారాయణరెడ్డి పాఠశాల రూ.లక్ష విరాళాన్ని పాఠశాల హెచ్ఎం వజ్రాల భూపాలరెడ్డికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరెడ్ల సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ కె.కోటేశ్వరరావు, పాఠశాల పీడీ విజయవర్మ పాల్గొన్నారు.

సమస్యలపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి: ఎస్‌పి

సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : సమస్య గూర్చి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ పి. జాషువా కోరారు. స్పందన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయమందిస్తామని స్పష్టం చేశారు. సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి ఎస్పీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కష్ణా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదును సానుకూలంగా స్పందించారు. నిర్ణీత సమయంలోపు చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

స్పందనలోని కొన్ని ఫిర్యాదులు: నాగాయలంకకు చెందిన వద్ధులు వెంకయ్య దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే వద్ధులకు భోజనం, వైద్య ఖర్చులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, దుర్భాషలాడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు చేశాడు. పెనమలూరుకు చెందిన పుష్పకు వివాహం జరిగే నాటికే భర్తకు చెడు వ్యసనాలు ఉన్నాయని, మోసపూరితంగా వివాహం జరిపించారని తెలిపింది. కాగా కొన్ని నెలలు సంసారం సజావుగా సాగినప్పటికీ మద్యం సేవిస్తూ శారీరకంగా హింసకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసింది. గుడివాడ చెందిన కుమారికి వివాహం జరిగిన 7 ఏళ్ళకు ఒక కుమార్తె కలిగింది. అప్పటి నుండి తన భర్త మితిమీరిన అనుమానంతో తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నాడని, పుట్టింటికి పంపించేసాడని ఫిర్యాదు చేసింది. బతుకు తెరువు కోసం ఉద్యోగానికి వెళ్లేందుకు తన సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని న్యాయం చేయాలని కోరింది.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మోటూరు రైతు భరోసా కేంద్రం ముందు ఆ గ్రామంలోని రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ మోటూరు గ్రామంలో రైతులు రెండు నెలల క్రితం ఆఫ్లైన్ లో ధాన్యాన్ని అమ్మారన్నారు. అమ్మిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆన్లైన్ చేసి రైతులకు డబ్బు చెల్లించాలన్నారు. కానీ ప్రభుత్వం ఆఫ్లైన్లో అమ్మిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయమని ఇప్పటికే టార్గెట్ పూర్తయిందనే ఇంకా ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదని చెప్తున్నారన్నారు. ఈ విషయంపై మోటూరు గ్రామ రైతులు రైతు భరోసా కేంద్రం ముందు ధర్నా నిర్వహించడంతో డిఎంఓ జోక్యం చేసుకొని పద్మావతి, శ్యామలాంబ రైస్ మిల్లర్ల అధికారులను మోటూరు రైతు భరోసా కేంద్రం వద్దకు పంపించడం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

రైస్ మిల్లర్లు వచ్చి బస్తాకు 1430 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందంతో పోల్చుకుంటే వంద రూపాయలు రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు గ్రామంలోని రైతులందరూ పాల్గొన్నారు.

అనీమియా కేసులు నమోదుకాకూడదు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గర్భవతులు, కిషోర్ బాలికలు, పాఠశాల విద్యార్థులలో ఒక్కరు కూడా అనీమీయాతో బాధపడకూడదని జిల్లా కలెక్టర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలో గర్భవతులు, కిషోర్ బాలికలు, పాఠశాల విద్యార్థులలో అనీమియాతో ఎంతమంది ఉన్నారు? అనీమియా నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. అనీమియా డేటా పరిశీలించిన కలెక్టర్ జిల్లాలో ఒక్కరు కూడా అనీమీయాతో బాధపడకూడదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులందరూ జగనన్న గోరుముద్ద కింద మధ్యాహ్నం భోజనం తీసుకునే విధంగా చూడాలని, భోజన అనంతరం వారికి ఐరన్, జింక్ మాత్రలు అందించాలని, వాటిని వారు వినియోగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఫీవర్ సర్వే రెగ్యులర్గా జరగాలన్నారు. ఒకే చోట ఎక్కువ కేసులు నమోదైతే ఎపిడమిక్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ విజయభారతి ,డీఈవో తహెరా సుల్తానా ,లు పాల్గొన్నారు.

విఎన్‌పురంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్" ద్వారా కేసరపల్లి శివారు వీ ఎన్ పురంలో సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మందికి వైద్య సేవలు అందించారు. ముస్తాబాద వైద్యాధికారిణీ డాక్టర్ సంధ్య... స్త్రీలు, బాలింతలు, దీర్ఘ కాలిక రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఇంటి నుంచి కదలలేని స్థితి లో ఉన్న రోగులను వారింటికి వెళ్లి చికిత్సలు నిర్వహించారు. ఎఫ్.పి.సి. ద్వారా వీఎన్ పురంలో ప్రతి నాలుగో శనివారం, మొదటి సోమవారం క్యాంప్ నిర్వహిస్తున్నామని డాక్టర్ సంధ్య తెలిపారు. క్యాంప్ లో ఎంపిహెచ్ఏ(ఎం) దాసరి సాంబశివరావు, కేసరపల్లి- సీహెచ్ఓ సీహెచ్ జ్ఞాన శ్రుతి పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రైతుల సమస్యలు, ధాన్యం కొనుగోలు, రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని, నిలిపివేసిన ధాన్యం కొనుగోలు వెంటనే పునరుద్ధరించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, కోరుతూ మచిలీపట్నం టిడిపి అధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాజా బాబు కి వినతి పత్రం అందజేశారు. అలాగే బందరు మండలంలో అడ్డు అదుపు లేకుండా పెట్రేగిపోతున్న మట్టి మాఫియాలపై తక్షణమే చర్యలు తీసుకొవాలని, సి ఆర్ జెడ్ పరిధిలో మట్టి అక్రమ తవ్వకాలపై దర్యాప్తు చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గోపు సత్యనారాయణ, కుంచె దుర్గాప్రసాద్, పంచపర్వాల కాశీ విశ్వనాథ్, పిప్పల్ల కాంతారావు, దేవరపల్లి అనిత, దింట కుర్తి సుధాకర్ , కరెడ్ల సుశీల, ఆళ్ల మాధవ, పామర్తి లక్ష్మణ, రమణ, చిన్ని. వీర్రాజు, తదితరులు ఉన్నారు.

పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని అల్లాపురం సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్న బాబు అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ గ్రామాభివద్ధిలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పంచాయితీ ముందుంటుందన్నారు. వేసవికాలంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా సమస్య వస్తే తన దష్టికి తీసుకురావాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏఎస్ఆర్ కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఆవులపల్లి శివప్రసాద్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గన్నవరం కోర్టులో చలివేంద్రం ప్రారంభం

గన్నవరం కోర్టులో సోమవారం చలివేంద్రం సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి ప్రారంభించారు. కోర్టుకు వచ్చే కక్షిదారులకు మంచినీటిని అందించేందుకు దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకయ్య, కార్యదర్శి తాతారావు, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని గుడివాడ డిఎస్పి సత్యానందం అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో టూటౌన్, ట్రాఫిక్ పోలీసుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రజా చలివేంద్రాన్ని డిఎస్పి సత్యానందం ప్రారంభించారు. బాటసారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతిరోజు బాటసారులకు మజ్జిగను పంపిణీ చేస్తామని, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన చోట్ల బాటసారుల దాహర్తిని తీర్చడంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమవంతు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2,1 టౌన్ సిఐలు తులసీదర్, గోవిందరాజులు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, జనసేన ఆర్.కె టౌన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి :** గుడివాడ - విజయవాడ రోడ్డులో, పెద పారుపూడి గ్రామంలో ఉన్న హ్యాపీ హెూమ్ వద్ధాశ్రమం దగ్గర , హల్లెలూయ మినిస్ట్రీస్ యొక్క నిర్వహణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పెదపారుపూడి ఎస్ఐ పి. నాగకల్యాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో పెదపారూపూడి

గన్నవరం కోర్టులో...

గుడివాడలో...

పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ సారథిబాబు, రైటర్ అప్పారావు సిబ్బంది, గ్రామ పెద్దలు, హల్లెలూయ మినిస్ట్రీస్ అధ్యక్షుడు ఏలూరి ఫిలిప్, హ్యాపీ హెూమ్ వద్ధాశ్రమం నిర్వాహకురాలు ఏలూరి ప్రశాంతిలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** వేసవిలో దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ఉయ్యూరు ఆర్టీవో ఎన్.విజయకుమార్ అన్నారు. ఆర్టీవో కార్యాలయ ఆవరణలో సోమవారం చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ మస్తాన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని, అవసరమైనప్పుడు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ప్రకతి వైపరీత్యాలు, మంచినీటి సరఫరా, గహ నిర్మాణం, రి సర్వే తదితర అంశాలపై సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివారం జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్తి ప్రాణ నష్ట వివరాలు, దెబ్బతిన్న పంటల వివరాలు సంబంధిత ఆర్డిఓలను అడిగి తెలుసుకున్నారు. చల్లపల్లి, అవనిగడ్డ, కత్తివెన్ను మండలాల్లో మొత్తం నలుగురు వ్యక్తులు చనిపోయారని మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఉంటే తక్షణమే స్పందించి తగిన సహాయ చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఆదివారం సంభవించిన వర్షాలకు సంబంధించిన సమాచారం సకాలంలో జిల్లా కలెక్టరేట్ కు రాకపోవడం సరైనది కాదని స్పష్టం చేశారు. వర్షాల వలన ఎవరైనా చనిపోయిన, పంట నష్టమైన వాటికి సంబంధించిన సమాచారం వెంటనే జిల్లా కలెక్టరేట్ కు చేరవేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో వేసవి దష్ట్యా 343 గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంటుందని, సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పాటు ఎంపీడీవోలు, తాసిల్దారులు ఆర్డీవోలు ఆయా గ్రామాలను సందర్శించి నీటి కొరత నివారణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు ముందస్తుగా రూపొందించాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ఇంటర్నెట్ కనెక్షన్

ప్రజాశక్తి- మొవ్వ : టెలిఫోన్ శాఖ చల్లపల్లి సబ్ డివిజన్లోని ఆరు మండలాల్లో తొలిసారిగా 12 పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరంలో తొలిసారిగా ఇంటర్నెట్ సౌకర్యంను ప్రభుత్వం కల్పించిందని చల్లపల్లి ఎస్డిఓటి(డి ఈ) బి .రాకేష్ తెలిపారు. మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూలుకు మంజూరైన ఇంటర్నెట్ కనెక్షన్ ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నే లక్ష్మీ కుమారి తో కలిసి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. రెండో విడత మరొక 20 పాఠశాలలకు వచ్చే అవకాశం ఉందని, అదేవిధంగా ఎంపీ యూపీ పాఠశాలలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇటీవల 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం లాప్టాప్స్ పంపిణీ చేసిన నేపథ్యంలో పాఠశాలకు కల్పించిన ఇంటర్నెట్ సౌకర్యంతో సాంకేతిక పరిజ్ఞానం పిల్లలకు అందించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కూచిపూడి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ జేఈ కే దినేష్, నాట్య కళా పీఠం గ్రంథాలయ పాలకులు వై వి ఫణి కుమార్,ఆపరేటర్ పి. ఈశ్వరరావు, పాఠశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

జాస్తి వెంకటేశ్వరరావుకు బెయిల్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో జరిగిన వైసిపి, టిడిపి కార్యకర్తల గొడవలో నిందితుడుగా ఉన్న టిడిపి మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావుకు సోమవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ గొడవలో టిడిపి నేత పట్టాభి తో పాటు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, మరో 9 మంది ని నిందితులుగా చూపిస్తూ గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు కేసులు నిందితుడుగా ఉన్న జాస్తి వెంకటేశ్వరరావు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

పుస్తక పఠనంతోనే చరిత్ర అవగతం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నేటి యువత పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, దీనితో చైతన్యవంతం చేసుకోవడంతో పాటు మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని ఆలిండియా రేడియో విశ్రాంత అధికారిణి ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. పిబి సిద్ధార్థ కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 'వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే-2023' ని కళాశాల వెబినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ అధ్యక్షత వహించగా కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం ఆవశ్యకత, వారి బంగారు భవిష్యత్తుకి అది ఎలా దోహదపడుతుందో మంచి ఉదాహరణలతో వివరించారు. అలానే కాపీరైట్ అనే అంశం ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని, భవిష్యత్తులో డాక్టరేట్ పరిశోధన సమర్పించినప్పుడు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటారని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్ మాట్లాడుతూ బోధనా పుస్తకాలకే పరిమితం కాకుండా వార్తాపత్రికలు, పోటీతత్వం పెంపొందించే పుస్తకాలు, సమాచార నైపుణ్యానికి సంబంధించిన పుస్తకాలు చదవటం వల్ల విద్యార్థులు తాము ఎంచుకున్న వత్తిలో నిలబడటానికి దోహదపడుతుందన్నారు. గ్రంథాలయ అధికారిణి వాణిశ్రీ మాట్లాడుతూ వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీలత, డాక్టర్ ఎండిఎస్ రెహమాన్ పాల్గొన్నారు.

5 నుంచి మ్యాజిక్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో మ్యాజిక్‌లో ఉచిత శిక్షణా తరగతులు వన్‌టౌన్‌లోని కెబిఎన్ కాలేజిలో మే 5 నుండి 14వ తేదీ వరకు పది రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కార్యదర్శి యు.వి.రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ రంగంలో ప్రపంచ రికార్డు సష్టించిన ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 8 నుండి 15 సంవత్సరాల వయసులోపు పిల్లలకు ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మ్యాజిక్ నేర్చుకోవడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, శాస్త్రీయ దక్పథం అలవడుతుందని చెప్పారు. మ్యాజిక్ శిక్షణలో కుందేలు పిల్ల బొమ్మను పుచ్చకాయగా మార్చడం, తాడును స్ట్రయిట్‌గా నిలబెట్టడం, పేకముక్కలను డబ్బు నోట్లుగా మార్చడం, గాలిలో వస్తువులు సష్టించడం లాంటి 30 అంశాలను పిల్లలకు నేర్పించడం జరుగుతుందన్నారు. మ్యాజిక్ మెటీరియల్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు మే 2వ తేదీలోపు క్రాంతికార్ 6301217365, రామరాజు 6305954249 నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహిళలు కుట్టు శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి కోరారు. స్థానిక కొల్లపేట పోలీస్‌స్టేషన్ ఎదురు రోడ్డులో గల మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఐద్వా పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో పిల్లల వైద్యులు డాక్టర్ వి. శ్రీదేవి, రాయల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ షాహిన్, ఎంబీవీకే స్త్రీల ఉపాధి కల్పన కార్యదర్శి పి. విజయ, ఎంబీవికే బాధ్యులు రామరాజు, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. శ్రీదేవి, సరోజ పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు విద్యాదంతులు కావాలని కోరారు. ఐద్వా జిల్లా అద్యక్ష, కార్యదర్శులు కె. శ్రీదేవి, సరోజ మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు కుట్టు శిక్షణ కేంద్రం ఏంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కె. శేషుమణి, గాదె ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బిజెపిని తరిమికొడదాం

నందిగామ బహిరంగ సభలో డి.వి.కృష్ణ, దోనేపూడి శంకర్

ప్రజాశక్తి-నందిగామ: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న కేంద్రంలోని బిజెపిని దేశం నుంచి తరిమికొట్టాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ, సిపిఐ రాష్ట్ర నాయకులు దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నందిగామ గాంధీ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చాక ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్న నల్లధనం తీసుకొచ్చి ప్రతి పేదవాడి అకౌంటుకి తొమ్మిది లక్షల రూపాయలు వేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ప్రత్యేక హోదా ఎక్కడ అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాల మోపుతున్నా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పులు మయంగా మార్చిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కితే, ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఇవ్వలేని ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాయని సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నందిగామ అభివృద్ధికి మొండితోక బ్రదర్స్ ఎనలేని కషి చేస్తున్నామని ప్రకటనలకే పరిమితం అయ్యారని విమర్శించారు. నిజమైన ప్రజా సేవకులు ప్రజల కష్టాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి సేవ చేయాలి గానీ ప్రకటనలు హడావుడి చేస్తే పనులు జరగవని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పలు రోడ్లు ధ్వంసం అయ్యాయని ఒక రోడ్డు కూడా మరమ్మతు చేయలేని పరిస్థితిలో బ్రదర్స్ ఉన్నారని, ఇక వీరు నవ నందిగామ నిర్మాతలని ప్రకటనలు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. సుబాబుల్ రైతుల కష్టాలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఐ నందిగామ నియోజకవర్గ సెక్రటరీ చుండూరు సుబ్బారావు, సీపీఎం మండల కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, కమిటీ సభ్యులు రవిశేఖర్, కర్రి వెంకటేశ్వరరావు ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి.గోపినాయక్, ఎసేబు, హసేన్, ఎం.శ్రీనివాసరావు, ఏవీ నారాయణ, ప్రజా సంఘాల నాయకులు జక్కులు రవి, బచ్చలకూర లాజరు, కోరగంటి హనుమంతరావు, నాగరాజు, పుల్లయ్య, ఉప్పు శీను, ఏసోబు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, గోపాల్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతురావు, టౌన్ కార్యదర్శి వేముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేంద్రంలోని బిజెబి విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. సోమవారం 56, 57 డివిజన్లలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వెనకబడిన మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న అమిత్ షా ప్రకటనపై ముఖ్యమంత్రి జగన్, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ, సిపిఐ రాష్ట్ర నాయకులు డి.శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.శ్రీదేవి, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్తిబాబు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ, నగర నాయకులు కె.సూరిబాబు, టి.ప్రవీణ్ ఇ.వి.నారాయణ, కె.సరోజ. టి.మల్లేశ్వరరావు, టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు. సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. విద్యాధరపురంలోని కుమ్మరి పాలెం సెంటర్ వద్ద ప్రారంభమై నాలుగు స్తంభాల సెంటర్, కుమ్మరి విధులు, కామకోటి నగర్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, పున్నమి హోటల్ మీదుగా హెడ్ వాటర్ వర్క్స్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఐ కార్యదర్సి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డి. రమణబాబు, సంగుల పేరయ్య తూనం వీరయ్య, డి .సీతారామమ్మ బుద్దే రాజా, డివిజన్ కార్యదర్శిలు కంచర్ల నాగేశ్వరరావు, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, జి భాస్కరరావు, సిపిఎం నాయకులు ఎస్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని వెల్వడం గ్రామంలో కల్లుగీత కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సిహెచ్ సుధాకర్, పత్తిపాటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల కేంద్రంలో, తాడిగూడెంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎ.కొండూరు: సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి గొల్లమందల తండా, గొల్లమందల గ్రామాల్లో జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కరప త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వారావు, సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, నాయకులు కరీముల్లా, సిపిఎం నాయకులు పి.ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, గొల్లమందల తండా సర్పంచ్, సిపిఎం నాయకులు రాముడు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి-విజయవాడ: బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి న్యాయవాది బత్తిన హరి రామ్‌కు సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెబి సుందర్ మాట్లాడుతూ గూడూరు మండలం ఆకుమర్రు లాకు వద్ద అక్రమ మట్టి రవాణా అడ్డుకొన డానికి చాయా చిత్రాలు తీస్తుండగా కొంత మంది సంఘవిద్రోహ శక్తులు న్యాయవాది హరి రామ్ పై అమానుషంగా దాడిచేసి చెట్టుకు కట్టేసి కొట్టి తీవ్రంగా గాయ పరచడం పాశవికం, అమానుషం అని అన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగిందన్నారు. ప్రజాస్వామిక వాదులు, న్యాయవాదులు, అభ్యదయవాదులు అందరూ ఈ చర్యను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజావాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, మాజీ జనరల్ సెక్రెటరీ గంధం శ్రీనివాసరావు, మాజీ ప్రెసిడెంట్ సంపర శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ నరహరిశెట్టి జ్యోతి, కోశాధికారి బత్తుల వెంకటేశ్వర్లు, కప్పెర కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు రాజారత్నం, కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు వి. గుర్నాధం, ధరణి కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జునరావు అధ్యక్షతన సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. సమాజాన్ని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే న్యాయవాదులపై దాడులు జరగడం సమంజసం కాదని పలువురు న్యాయవాదులు ఖండించారు. ఈ కార్యక్రమంలో బార్ సెక్రెటరీ పంది ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిళ్ళపాటి భాస్కరరావు, సీనియర్ న్యాయవాది నల్లజాల మల్లికార్జు రావు, ఎర్రం రెడ్డి బాబురావు, మన్నెం నారాయణ రావు, చావాలి సాంబశివరావు, బొంతు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిసిపి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

భవానీపురం, టూటౌన్ పోలీస్‌స్టేషన్ల పనితీరు తదితర విషయాలపై పశ్చిమ జోన్ ఇన్‌చార్జ్ ఏసిపి విశాల్ గున్ని సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్సులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విశాల్ గున్ని మాట్లాడుతూ స్టేషన్‌ల పరిధిలో పెండింగ్ కేసులను తగ్గించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవానీపురం సిఐ సలాం, టూటౌన్ పోలీస్‌స్టేసన్ సిఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఎం, సిపిఐ ప్రచారబేరీలో నాయకులు

ప్రజాశక్తి - మొవ్వ : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని పారద్రోలి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. కష్ణా జిల్లాలోని మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన" ప్రచార భేరి"సభకార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు అధ్యక్షులుగా సిపిఐ మండల కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సిపిఎం మండల నాయకుడు పెద్దముత్తేవి శ్యాంసన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగిస్తున్న ఏకపక్ష నిర్ణయాలు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, రైతు వ్యతిరేక విధానాలు తదితరఅంశాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజల ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకులను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ఓడరేవులనే కాకుండా అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తోందని విరుచుకుపడ్డారు. దేశంలోని అత్యంత విలువైన అడవులను, భూములను, విద్యుత్ ప్రాజెక్టులను, గనులను కార్పొరేటర్లకు అక్రమంగా కట్టబెడుతూ ఉందని పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి దగాని సంగీతరావు, కష్ణాజిల్లా సిపిఐ ఇన్చార్జి కార్యదర్శి టీ తాతయ్య, సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరా, కార్యదర్శులు కొండానాగేశ్వరరావు బోరుకాటి నరసింహారాజు, సిపిఎం మండల సభ్యులు కాకి రాజశేఖర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి దేశానికి ప్రమాదకరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : బిజెపి ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం వచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. శివనాగేంద్రరావు అన్నారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుదాం ప్రచార బేరిలో భాగంగా ఉయ్యూరులోని 15వ వార్డులో సభ జరిగింది. ఈ సందర్భంగా వార్డులో ప్రచార బేరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిపిఎం పార్టీ నాయకులు మదగాని వీరయ్యబాబు, కాను ఎం కృష్ణ, చింతయ్య, రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలెక్టరేట్ :** కేంద్రంలో మోడీ నాయకత్వం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల, రైతుల, ప్రజల సమస్యలను మరింత జటిలం చేస్తుందని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం అన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన కనీస ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూన్నా కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ప్రజలందరూ ఖండించాలని కోరుతూ సోమవారం 36వ డివిజన్ రాజుపేటలో సిపిఎం, సిపిఐ పార్టీల మచిలీపట్నం కమిటీలా ఆధ్వర్యంలో రెండోరోజు ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ రాజేష్, సిపిఎం సీనియర్ పార్టీనాయకులు కొడాలి శర్మ, టి చంద్రపాల్, సిహెచ్ జయరావు, ఎండి యూనస్, సిఐటియు నాయకులు వి.వి రమణారావు, ఐద్వా మచిలీపట్నం కార్యదర్శి కే . సుజాత, బి. భవాని,మహిళా సంఘంజిల్లా నాయకులు బడుగు రత్నకుమారి, వెంకన్న, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో...

ఉయ్యూరులో...

మచిలీపట్నంలో...(కలెక్టరేట్)

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, ఏఏఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్. ఆర్. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు పదకొండు లక్షల నలభైవేల రూపాయిలను మెరిట్ స్కాలర్‌షిప్ నార్త్ సౌత్ ఫౌండేషన్ విజయవాడ చాప్టర్ కోఆర్డినేటర్ లయన్ సూరపనేని వెంకటరత్నం ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. లాభాపేక్ష లేక చికాగోలో 1983 వ సంవత్సరముతో స్థాపించ బడి నేటి ఎంతో మంది ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, మెడిసిన్, ఫార్మ, బి.ఎస్సీ. (అగ్రి కల్చర్), బి. ఎస్సీ, (నర్సింగ్), డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్, డిప్లొమాలలో విశేష ప్రతిభ కల్గిన విద్యార్థిని విద్యార్థులకు ఈ మెరిట్ స్కాలర్‌సిప్‌లు ఇస్తున్నట్లు వెంకటరత్నం తెలిపారు. అందులో భాగంగానే ఏఏఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల నుండి 24 మందికి ఒక్కొక్కరికీ 10,000లు చొప్పున, శేషాద్రిరావు ఇంజనీరింగ్ కాలేజ్ నుండి 36 మంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ. 25,000లు చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కోసెక్రటరీ అండ్ కోకరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ పాల్గొనగా గౌరవ అతిథులుగా ప్రిన్సిపార్ డాక్టర్ జివిఎస్ ఎన్ఆర్వి ప్రసాద్, ఏఏఎన్ఎమ్‌డివివి ఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీవ.వివి సత్యనారాయణ, లయన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు, లయన్ పరంధామయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి బెడ్‌షీట్లు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక సదుపాయల కల్పనకు ప్రభుత్వంతో పాటు దాతలు స్వచ్ఛందంగా ముందుకురావాలని ఎంపీపీ అనగాని రవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం కోలవెంటి రాజకుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త కొడాలి జోసఫ్ రూ. 20 వేలు విలువైన 60 బెడ్ షిట్ లు , ఆరు ఫిలో కవర్స్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇదే ఆస్పత్రిలో సుమారు ఏడేళ్ల పాటు నర్సుగా పనిచేసిన రాజకుమారి రోగులకు విశేష సేవలందించినట్లు చెప్పారు. ఆమె జ్ఞాపకార్థం ఇన్ పేషెంట్ వార్డులో రోగుల కోసం బెడ్షీట్స్, పిల్లో కవర్స్ అందజేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. నర్సుగా, నర్సింగ్ టీచింగ్లో ఆమె అందించిన సేవలు అమూల్యమైనవని జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి పేర్కొన్నారు. ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ మన్నె సుందరరావు, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డి. సీతారామయ్య పాల్గొన్నారు.

బెడ్ షీట్లు అందిస్తున్న కొడాలి జోసెఫ్

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ 66 వ ఎస్జీఎఫ్ అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంటులలో ఉత్తమ ఆట తీరును ప్రదర్శించిన క్రీడాకారులకు సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంచర్లపల్లి సతీష్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి తోట అజయ్ కుమార్, క్రికెట్ అబ్జర్వర్ రుకుంసింగ్ పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ అండర్ 19 విభాగంలో ఉత్తమ బ్యాట్ మెన్ గా కర్నూలుకు చెందిన వి. యజ్ఞేశ్వర్, బాలికల విభాగంలో అనంతపూరుకు చెందిన ఎస్ ఆర్ షియా, అండర్ 17 విభాగంలో బెస్ట్ బ్యాట్ మెన్ అనంతపూరంకు చెందిన రేహాన్, ఉత్తమ ఆల్ రౌండరుగా కష్ణాజిల్లాకు చెందిన గీతాకష్ణ, ఉత్తమ బౌలరుగా విశాఖపట్నంకు చెందిన కార్తికేయలకు బహుమతులు అందజేశారు.

ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలి : కలక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సోమవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్, సివిల్ సప్లై, కోపరేటివ్, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలు పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన 5.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం ఫిబ్రవరి 3 నాటికే పూర్తి చేసామన్నారు. ఇంకా రైతుల వద్ద ధాన్యం ఉన్న కారణంగా ప్రభుత్వం మరో 94 వేల మెట్రిక్ టన్నుల దాన్యం సేకరణ లక్ష్యం విధించగా, దానిని కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ తర్వాత రైతులు చేపట్టిన అపరాల సాగు కారణంగా కుప్పలలో ఉన్న ధాన్యం డేటా సత్వరమే సేకరించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో వరికుప్పలు జియో కోఆర్డినేట్స్ ద్వారా డేటా సేకరించాలని, కుప్పలలో ఏ రకం ధాన్యం ఎంత ఉంది అనే వివరాలు కూడా సేకరించి వెంటనే తమకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయభారతి, సివిల్ సప్లై డిఎం శ్రీధర్, డిఎస్ఓ పార్వతి, డి సి ఓ ఫణి కుమార్, ఏ డి మార్కెటింగ్ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

అంగన్‌వాడీల్లో ఖాళీ పోస్టుల భర్తీ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు కార్యకర్తలు, రెండు సహాయకురాళ్ల పోస్టులు భర్తీ కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు బందర్ మరియు పెడన అర్బన్ శిశు అభివద్ధి సేవ పథకపు అధికారిణి టీజీ పద్మావతి సోమవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక 35 వ డివిజన్ రాజుపేట ముస్లిం ఏరియాలో ఖాళీగా ఉన్న (ఓ సి, జనరల్) కార్యకర్త, 29 డివిజన్ దేశాయి పేట గడ్డి బజార్ ఖాళీగా (బిసి బి) ఉన్న కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అలాగే దేశాయి పేటలో ఖాళీగా ఉన్న (బిసి బి)సహాయకరాలు, 44వ డివిజన్ రుస్తుం బదా లో ఖాళీగా ఉన్న (ఓ సి, జనరల్) సహాయ కురాలు పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన వారు మే 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు అందించాలన్నారు. కార్యకర్తల పోస్టుకి భర్తీ చేయవారు గత ఏడాది జులై 1 నాటికి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అలాగే పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. స్తానికులై ఉండాలన్నారు. ఇతర వివరాలకు సంబంధిత శాఖ కార్యాలయంలో అడిగి తెలుసుకోవాలన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలను కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : వర్షాలకు దెబ్బతిన్న మొక్క జొన్న, వరి పంటలను కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షాలతో పిడుగుపాటుకు గురై చనిపోయిన వారికి 10 పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మృతిచెందిన పశువులకు, పిడుగుపాటుకు బూడిదైన వరికుప్పలకు నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యం ఆన్‌లైన్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు, బంటుమిల్లి మండలం రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, సమ్మిట నాంచార్య, సుజ్ఞానం జనార్దన్‌రావు, సుజ్ఞానం వినయ్ కుమార్ దూసనపూడి ప్రకాష్ తదితర రైతులు పాల్గొన్నారు

ఉపాధి పనిదినాలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 100 రోజులు నుండి 150 రోజులు వరకు పని దినాలు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నం ధర్నా చౌక్ లో కంచర్ల సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో కొద్దిసేపు ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ. 500 లు చెల్లించాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, చట్టంలో ఉన్న వసతులు కల్పించి ఏదైనా ప్రమాదం సంభవిస్తే పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో అందించాలని, చర్మ, డప్పు కళాకారులకు నెలకు రూ. 6,000 లు పింఛన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సుధాకర్, అద్దంకి కమల, తాళ్లూరి ప్రశాంతరాజ్, ఇంటూరి గజేంద్ర, జుజ్జువరపు వీరాంజనేయులు, వంగేవరపు రవితేజ, జుజ్జువరపు ప్రశాంతి పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు పసుమర్తి గాంధీ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారం తో 60మంది నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. లయన్ సభ్యులు వైపిసి ప్రసాద్,ఎ ఫణిగోపాల్ (ట్రెసరేర్)చాపరాల రాజా, ఎస్ పరందామయ్య, వి బాపయ్య పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సాధించడం ద్వారానే శాంతరాజుకు ఘన నివాళి

వర్థంతి సభలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి

మజ్జిగ పంపిణీ చేస్తున్న క్రాంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మనువాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయం సాధించడం ద్వారానే నంబూరి శాంతరాజుకు ఘనమైన నివాళులు అర్పించినట్లవుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు అన్నారు. కెవిపిఎస్ నగర నాయకులు నంబూరి శాంతరాజు 5వ వర్థంతి సందర్భంగా మొగల్రాజపురంలోని బోయపాటి మాధవరావు రోడ్డులో గల భగత్ సింగ్ గ్రంథాలయం వద్ద ఆయన చిత్ర పటానికి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాల్యాద్రితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నటరాజ్, సహాయ కార్యదర్శి క్రాంతి కుమార్, పౌర సంక్షేమ సంఘం నాయకులు మురహరి, శ్రీనివాస్ మాట్లాడుతూ అంతరాలు, అసమానతలు లేని సమాజం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన వ్యక్తి శాంతరాజని కొనియాడారు. పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందరినీ గౌరవంగా పలకరించే వ్యక్తని, కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించటమే శాంతరాజుకు ఇచ్చే నివాళని అన్నారు. ఆయన ఆశయాలు సాధిస్తామని తెలిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, బాబు, ధర్మారావు, విజయ్, చిన్నారి, కిరణ్, హిట్లర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతరాజు చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న అంద్ర మాల్యాద్రి, జి.నటరాజు, క్రాంతి తదితరులు

బావిలో కూరుకుపోయిన వ్యక్తి

ప్రజాశక్తి - ఎ.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం పాత రేపూడి గ్రామంలో సోమవారం బావిలో వరలు తీస్తుండగా మట్టి పెడలు పడ్డాయి. దీంతో ఓ వ్యక్తి బావిలో కూరుకుపోయాడు. స్థానికులు జెసిబి సహాయంతో అతి కష్టంపై ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన వెంపాటి మరియదాసుగా గుర్తించారు. గ్రామస్తుల సహకారంతో సహాయ చర్యలు చేపట్టారు.

కొత్త పుస్తకాల సైటేషన్ గడువు పెంచాలి

ప్రజాశక్తి - విజయవాడ

కవులు, రచయితలు, ప్రచురణకర్తల కొత్త పుస్తకాల సైటేషన్ గడువును పెంచాలని కోరుతూ రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ప్రసన్నకుమార్‌కు సోమవారం ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ వినతిపత్రం సమర్పించారు. కొత్త పుస్తకాల సైటేషన్‌కు దరఖాస్తులు కోరుతూ గత నెలలో పత్రికా ప్రకటన విడుదల చేశారని, అయితే ఈ విషయం పలువురు కవులు, రచయితలకు తెలియలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎస్ఎం సుభాని, కార్యవర్గ సభ్యులు శర్మ సిహెచ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నకుమార్‌కువినతిపత్రం అందిస్తున్న చలపాక ప్రకాష్ తదితరులు

అర్జీలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - విజయవాడ : స్పందన వినతులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి తగు కారణాలు తెలపాలన్నారు. ఎక్కువగా నమోదవుతున్న వినతులను అంశాలను ప్రాంతాల వారీగా విశ్లేషించుకొని భవిష్యత్తులో సమస్యను పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువగా నమోదవుతున్న రెవిన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో కూడా నాణ్యతతో అర్జీల పరిష్కారం ఉండాలని అధికారులకు సూచించారు.

స్పందనలో 79 అర్జీలు నమోదు

స్పందనలో ప్రధానంగా రెవిన్యూ 37, పోలీస్ 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ 6, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ 3, పంచాయితీ రాజ్, విద్య, ఉపాధి కల్పన, సర్వే అండ్ సెటిల్మెంట్, పౌర సరఫరాల శాఖలకు రెండేసి అర్జీలు, వ్యవసాయ, ట్రెజరీ, వైద్య ఆరోగ్య, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, గ్రంథాలయ, విద్యుత్ శాఖలకు ఒక్కొక్క అర్జీ నమోదయ్యాయి. స్పందనలో డిఆర్వో కె. మోహన్ కుమార్, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.సుహాసిని, డీపీవో జె.సునీత, వ్యవసాయ శాఖ జెడి ఎస్. నాగమణెమ్మ, హౌసింగ్ పీడీ రజని కుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ డివి. రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, జెసి సంపత్, డిఆర్ఒ మోహన్

మొదటి పేజీ తరువాయి

విజయవాడలో అవార్డులు అందుకుంటున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

పంచాయతీలే ప్రగతికి పట్టుగొమ్మలు

పంచాయతీలను ఆదర్శంగా తీసుకొని గ్రామాల అభివృద్ధిలో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సర్పంచులకు, కార్యదర్శులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీలు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించడం ద్వారా గుర్తింపు తీసుకురావాలని కోరారు.

పలు పంచాతీయలకు అవార్డులు

చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో జి కొండూరు మండలం కుంటముక్కల, క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో తెల్లదేవరపాడు, ఉమెన్ ఫ్రెండ్లీ విభాగంలో నందిగామ మండలం అంబారు పేట గ్రామ పంచాయితీలు ప్రథమ స్థానం, చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో విస్సన్నపేట మండలం నరసాపురం, గుడ్ గవర్నెన్స్ విభాగంలో గంపలగూడెం మండలం వినగడప ద్వితీయ స్థానం, పేదరిక నిర్మూలన ఉపాధి అవకాశాల విభాగంలో జి.కొండూరు మండలం దుగ్గిరాల పాడు, తాగునీటి సరఫరాలో నందిగామ మండలం ఐతవరం, క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో జి కొండూరు మండలం కుంటముక్కల, గుడ్ గవర్నెన్స్ విభాగంలో జి కొండూరు మండలం గడ్డ మణుగు గ్రామ పంచాయతీలు తతీయ స్థానానికి ఎంపికయ్యాయి. ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లాలో వివిధ గ్రామ పంచాయితీల నందు పారిశుధ్య కార్మికులుగా ఉత్తమ సేవలందిస్తున్న ఎం. వెంకయ్య, బి. రమాదేవి, పి. కనకారావు, డి. వెంకటమ్మ, కె. సాంబయ్య, సిహెచ్. సువార్త, ఎం.కె. రాజు, పి. శ్రీనివాసరావు, ఎం. అచ్చమ్మ, టి. చెన్నయ్య, వి. పరిశుద్ధరావు, ఎన్. శ్యామల, కె. లక్ష్మి, వి. నాగరత్నం, జె. లక్ష్మయ్యలను కలెక్టర్ ఢిల్లీరావు, జెసి సంపత్‌కుమార్, డిఆర్వో కె. మోహన్ కుమార్, డీపీవో జె.సునీత తదితరులు దుశ్శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి చంద్ర శేఖర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అలాగే మచిలీపట్నం కలెక్టరేట్లోని స్పందన సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో అభివృద్ధి ప్రగతి సాధించిన జిల్లాలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ సవరణ చట్టం అమలులోకి వచ్చి నేటికి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వివిధ విభాగాల్లో అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీలకు ప్రభుత్వం జిల్లాస్థాయి పురస్కారాలను అందించేందుకు జిల్లా నుంచి 13 పంచాయతీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం విరాజిల్లుతోందన్నారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రజలతో మానవ సంబంధాలు కలిగివుండి వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలబడాలన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి, వద్ధిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయన్నారు. అనంతరం పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యవంతమైన గ్రామం, బాలహిత గ్రామం, నీటి సమృద్ధిగల గ్రామం, పరిశుభ్రమైన హరిత గ్రామం, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం, సామాజికంగా సురక్షితమైన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళాహిత గ్రామం వంటి తొమ్మిది ప్రధాన అంశాల్లో 2021-22 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరచిన 13 పంచాయతీలకు జిల్లా స్థాయి పురస్కారాలు పంపిణీ చేశారు. వీటిలో పమిడిముక్కల మండలంలో 5 పంచాయతీలు ఉండగా, చోరగుడి పంచాయతీ సుపరిపాలనలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జడ్పి సిఇఒ జ్యోతిబసు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్, డిఆర్‌డిఎ పీడీ పీఎస్ఆర్.ప్రసాద్, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెకు రైతులు తాళం

రైతులు, ఆర్‌బికె సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు. అనంతరం పౌర సరఫరాల శాఖ డిఎం శ్రీధర్‌ను చర్చించారు. జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని డిఎం చెప్పారు. ఈ సమాచారాన్ని ఆందోళన చేస్తున్న రైతులకు తెలియజేసి రైతు భరోసాకేంద్రం తాళాలు తీయించారు. రైతుల నిరసనపై తహశీల్దారును వివరణ కోరగా 115 మంది రైతులకు చెందిన 8,514 క్వింటాళ్ల ధాన్యం ఆన్‌లైన్ చేయాల్సి ఉందని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది నుంచి పూర్తి వివరాలు తీసుకున్నామని, రైతులకు మేలే జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

వైసిపి, టిడిపి నేతల సవాళ్లు

ఆదివారం ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతలు విసురుకున్న సవాళ్లకు పోలీసులు కళ్లెం వేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎసిపి పర్యవేక్షణలో 100 మంది పోలీస్ సిబ్బంది సోమవారం ఉదయం పట్టణంలో మోహరించారు. తమ కార్యాలయం వద్ద పోలీసులు ఉన్నా టిడిపి నేతల సవాళ్లను తాము స్వీకరిస్తున్నామని, అనుకున్న సమయానికి వేదిక వద్దకు వెళ్తామని వైసిపి శ్రేణులు మూకుమ్మడిగా బయల్దేరాయి. దీంతో తిరువూరు సిఐ భీమరాజు తమ సిబ్బందితో వారిని అడ్డుకుని చెదరగొట్టారు. దీంతో పట్టణంలో ఉద్రిక్త నెలకుంది. టిడిపి కార్యకర్త బాబూరావు బోసుబొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎక్కి తమ సవాలుకు రావాలని కేకలు వేయటంతో వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు రెండు పార్టీల వారిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.

నేరాల నియంత్రణకు చేరువ వాహనం ద్వారా అవగాహన

ప్రజాశక్తి - వన్‌టౌన్

సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్న నేరాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. సోమవారం భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపూడి అట్కిన్సన్ హైస్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి, తీసుకునే జాగ్రత్తలు గురించి వివరించారు. పోక్సో యాక్ట్, డయల్ 100, 112, దిశ యాప్ వల్ల కలిగే ఉపయోగాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం, అనే విషయాలు, మహిళా సంబంధిత నేరాల గురించి దిశా సబ్ ఇన్స్పెక్టర్ విజయకుమారి తమ సిబ్బందితో చేరువ వాహనం ద్వారా అవగాహన కల్పించారు. అలాగే వీరులపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడవాడ, వెల్లంకి గ్రామాల్లో ప్రజలకు చేరువ వాహనం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం నందు దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KADAMANCHI MALLIKARJUN RAO (Old Name), Resident of D.No. 21-53, Siddhardha Nagar, Gollapudi, NTR District, Andhra Pradesh-521225. My Name has been changed to KADAMANCHI MALLIKHARJUN RAO (New Name) Hereafter my name is known as KADAMANCHI MALLIKHARJUN RAO.

'స్పందన' అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి ఆర్డీవో హాయ్ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులను పిలిపించి వాటిని విధిగా సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను పెంపొందించే విధంగా పరిష్కారం ఉండాలన్నారు. ఒకసారి పరిష్కరించిన అర్జీలు మళ్ళీ మళ్ళీ రాకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ ,డ్వామా పీడీలు పిఎస్ఆర్ ప్రసాద్, జి. సూర్యనారాయణ జెడ్పి సీఈవో జ్యోతిబసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ ఎస్వీ నాగేశ్వర్

నాయక్, డిఎంహెచ్ ఓ డా.గీతాబాయి, సిపిఓ వై. శ్రీలత, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి సరస్వతి, బీసీ సొసైటీ ఈ డి శ్రీనివాస్, ముడా వీసీ రాజలక్ష్మి డిఎస్ఓ పార్వతి, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి ,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. సోమవారం అవనిగడ్డ వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు విలేకరులతో మాట్లాడారు రాష్ట్రంలో 7 లక్షల మంది వైసీపీ బందం ఇప్పటికే కోటి ఇళ్లకు వెళ్లి పీపుల్స్ సర్వే చేసి ప్రజల స్పష్టమైన అభిప్రాయాలు సేకరించినట్లు తెలిపారు. కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవ కొల్లు నరసింహారావు, ఎఎంసి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేకు ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని గన్నవరం ఏఎంసీ చైర్మన్ అంజనీకుమారి తెలిపారు. సోమవారం గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలోని తొలి 15 రోజుల్లో 65 వేల కుటుంబాలు పాల్గొనగా.. సీఎం జగనన్న పాలనకు మద్ధతుగా లక్ష మందికి పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయన్నారు. గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గంలో తాము ఇంత వరకు 65 వేల కుటుంబాలను సందర్శించామనీ, ఇంకా 46 వేల కుటుంబాలను రాబోయే రోజుల్లో సందర్శించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపి గన్నవరం మండల అధ్యక్షులు పడమట సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సరైన ప్రోత్సహం అందిస్తే దేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయి కి తీసుకువెళ్ళి సత్తా మన క్రీడాకారులకు అందని కంచర్లపల్లి సతీష్ కుమార్ (యు.ఎస్.ఎ) పేర్కొన్నారు. 66వ ఎస్‌జిఎఫ్, ఏపి, ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ ఛాంపియన్ షిప్ అండర్ 17బి19 బాయ్స్, గర్ల్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సోమవారం స్థానిక ఈస్వర్ రెసిడెన్సీ లో యేర్పాటు చేసిన సమావేశం లో సుమారు లక్ష రూపాయల విలువ చేసే క్రికెట్ కిట్స్ అందజేసారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సరైన ప్రోత్సహం, ప్రయాణ ఖర్చులు అందించగల్గితే సరైన క్రీడాకారులను మనం తయారు చేయగలమనీ సూచించారు. రానున్న 4,5 సంవత్సరాలలో ఆదిశగా ప్లానింగ్ తయారు చేసి ఉత్తమ క్రీడాకారుల ను తయారు చేసేందుకు తన వంతు కషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన రేహాన్, కార్తికేయ, యగ్నేశ్వర్, అర్షియా, గీతాకష్ణ లకు కిట్లను అందజేసారు.ఈ కార్యక్రమంలో హుకుమ్ సేన్, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిషోర్ నాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల పెద్దగుడెంకు చెందిన జైజీవన్ క్రికెట్ జట్టుకు క్రికెట్ కిట్టును శ్యామ్ కిషోర్ నాయుడు సోమవారం అందించారు. ఈ సందర్భంగా శ్యాం కిషోర్ నాయుడు మాట్లాడుతూ క్రీడాకారుల తరుపున దిరిశం పిచ్చేశ్వరరావు వేసవి సెలవుల్లో విద్యార్థులు, యువకులు క్రికెట్ ఆదుకునేందుకు కిట్ ఇప్పించాలని కోరగా శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ తరుపున రూ.5వేల విలువైన క్రికెట్ కిట్ ను యువకులకు అందించా మన్నారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దిరిశం పిచ్చేశ్వరరావు, పాస్టర్ చిన్నం దానియేలు, రిటైర్డు మిలట్రీ మ్యాన్ జె.శ్యామ్ సుందరరావు, నడకుదురు రాజీవ్, దిరిశం శ్రీనివాసరావు, అంబటి కేశవరావు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సచివాలయ ఏపీటీ ఆన్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తూము లక్ష్మణరావు కుటుంబానికి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చేతుల మీదుగా సోమవారం స్పందన సమావేశపు మందిరంలో రూ. లక్ష చెక్కును అందజేశారు. ఇదివరకే గ్రామ, వార్డు సచివాలయం డిపార్ట్మెంట్ రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియాను మతుని కుటుంబానికి అందించగా, సోమవారం కష్ణాజిల్లా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల తరపున మతుని భార్య తూము నవ్యకు రూ.లక్ష చెక్కును అందించారు. జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిఎల్ఓ సుబ్బారావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రవికాంత్, సచివాలయ ఉద్యోగులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

ఐదుశాతం రాయితీ ఇవ్వాలి

ప్రజాశక్తి - గుడివాడ : సకాలంలో పన్నులు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ అందిస్తామని ప్రకటన చేసిన మున్సిపల్ అధికారులు అంకెల గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. సోమవారం గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో పన్ను చెల్లింపుదారుల వద్ద నుండి వివరాలను ఆర్‌సిపి రెడ్డి అడిగి తెలుసుకోవడంతో ప్రజలకు అధికారులు 4శాతం వరకే రాయితీ ఇస్తున్నారని చెప్పారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేర్ని కిట్టు ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలాకు పూల మాలలు వేసి నివాళు లార్పించారు. అనంతరం పంచాయతీ రాజ్ దినోత్సవం విశిష్టతను గురించి తెలియజేసారు. తదనంతరం మండల, జిల్లా స్థాయిల్లో ఆయా విభాగల్లో అవార్డులు సాధించిన పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, గ్రేడ్ -5 కార్యదర్శి ని కిట్టు, ఎంపీడీఓ బాలకష్ణారావు ఘనంగా సత్కరించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంచార్జి ఎంపీడీఓ బాలకష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి ఎ. పద్మనాభ ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భముగా ఘంటశాల మండల ప్రజా పరిషత్ మీటింగ్ హల్‌లో ఆయా పంచాయతీలలో అవార్డులు పొందిన సర్పంచులు కార్యదర్శులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ వేమూరి వెంకటరావు, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, ఘంటసాల మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఎంపీడీఓ కె.వెంకట సుబ్బారావు, తహసీల్దార్ బి.రామా నాయక్, వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన సర్పంచ్, కార్యదర్శులకు పురస్కారాలు అందజేసినట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి సుధాప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, పడమంచిలి మహేష్, అమ్మినపురం సర్పంచ్ ప్రసాద్, ముళ్ళపూడి సర్పంచ్ అంజిబాబు, కష్ణాపురం సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, వేల్పూర్ సర్పంచ్ దిలీప్ కుమార్, లంకపల్లి కార్యదర్శి విజయ్‌దుర్గ, కపిలేశ్వరపురం కార్యదర్శి విద్యాధర్, చొరగుడి కార్యదర్శి రమణ, చొరగుడి సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, హనుమంతపురం గ్రామ సర్పంచ్ సర్పంచ్ కలపాల రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడుపుగంటి రాజమణి అధ్యక్షతన సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో స్వర్ణలత, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేచి మాట్లాడారు. గ్రామపంచాయతీలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉండాలని, రాజ్యాంగంలోని 73 వ అధికరణ ప్రకారం రాజ్యాంగబద్ధంగా పంచాయతీలు స్వయం ప్రతిపత్తిన పరిపాలన కొనసాగించటం ఉత్తమమైన పద్ధతి అని అన్నారు. మండలంలో వివిధ పంచాయతీలు ఉత్తమమైన ప్రతిభ కనబరిచినందున ఆయా పంచాయతీ సెక్రటరీ,సర్పంచులను శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, కార్యదర్శులు, ఈఓఆర్డీ రవికాంత్ పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ బాపులపాడు కార్యాలయము నందు వివిధ గ్రామ పంచాయతీ లకు మండల స్థాయి అవార్డులు ప్రదానం చేసినట్లు ఎంపీపీ నగేష్ తెలిపారు. సంబందిత గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులకు మండల పరిషత్ అధ్యక్షులు వై.నగేష్ , జెడ్పీ టిసి సభ్యులు కె.గంగా భవానీ , ఎంపీడీవో కె.ప్రభాకర రావు మండల స్థాయి అవార్డు లను అందించారు.

బాపులపాడు మండలం బొమ్మలూరు గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీగా అవార్డు వచ్చింది. గ్రామానికి ఉత్తమ జిల్లా స్థాయి ఆవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందనీ సర్పంచ్ కాటూరి విజయభాస్కరరావు తెలిపారు. సోమవారం మచిలీపట్టణం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజాబాబు ఉత్తమ గ్రామ పంచాయితీ(చైల్డ్ ఫ్రెండ్లీ) అవార్డు అందుజేశారు.

అభివద్ధిలో సర్పంచి పాత్ర కీలకం. : ఎంపీపీ అనగాని రవి,

గ్రామాల అభివద్ధిలో సర్పంచి పాత్ర కీలకమని

అవనిగడ్డలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

పమిడిముక్కలలో..

ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో కేసరపల్లి, తెంపల్లి, బుద్ద వరం గ్రామాలకు చెందిన సర్పంచులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచులు మరింత శ్రద్ధగా పనిచేసే ప్రజల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎలిజబెత్ రాణి, కో ఆప్షన్ సభ్యులు గౌసాని, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివ నాగరాజుకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ/నందివాడ : రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల ఆధ్వర్యంలో 2021..22 సంవత్సరంలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయితీలకు మండల స్థాయి ఉత్తమ పంచాయతీ 2023 పురస్కారాలను ఎంపీపీ పెయ్యల ఆదాం అందచేశారు. సోమవారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ విధులు, సేవలకు సబంధించి 9 అంశాలలో పనితీరు ఆధారంగా ఈ అవార్డులు అందచేశారు. అనంతరం సర్పంచ్ లు, కార్యదర్సులను సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వై స్ ఎంపీపీ కొప్పుల జయరాజు , వైయస్సార్ సీపీ పార్టి నాయకులు కందుల నాగరాజు, సరేళ్ళ నాగేశ్వరరావు, %వీూణఉ% బి.వై.విష్ణుప్రసాద్, ఈఓపిఆర్‌డి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు జనార్ధనపురం, నందివాడ (వైస్ సర్పంచ్), తుమ్మలపల్లి, రుద్రపాక, పొనుకుమడు, ఇలపర్రు పంచాయతీ కార్యదర్శులు ప్రశంసాపత్రాలు అందుకొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక మండల పరిషత్ కార్యాలయములో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలములోని వివిధ స్కీమ్‌ల నందు మంచి పనితీరు కనపర్చిన పంచాయతీలకు మండల అధ్యక్షులు కొడాలి సురేష్ సర్టిఫికెట్స్ సోమవారం 11 పంచాయతీలకు పంపిణీ చేశారు. మండలంలోని గుడ్లవల్లేరు, కూరాడ, చంద్రాల, అంగలూరు, గాదేపూడి, కట్టమని చెరువు, మామిడి కోళ్ల, పెంజండ, శరీర దగ్గు మిల్లి, వడ్లమన్నాడు, చినగొన్నూరు, గ్రామపంచాయతీలకు ఈ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమములో మండల అభివద్ధి అధికారి శ్రీ వి.దిలీప్ కుమార్ మండల ప్రాదేశిక సభ్యులు,సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు ఎ జే ఎల్ నరసింహారావు, ఎలీషా రావు, ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : సచివాలయాలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలిలిలి సచివాలయాల ఏర్పాటుతో మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సహకారం అయిందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశంసించారు. సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పల్లె సీమలై దేశానికి పట్టుకోవాలని అటువంటి పల్లెల్లో నేడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాంధీ గ్రామ స్వరాజ్యం కలలను నెరవేర్చారన్నారు ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రతిభ ఆధారంగా గ్రామ సచివాలయాలకు సిబ్బందిని నియమించి చరిత్ర సష్టించారన్నారు. లబ్ధిదారులకు అందవలసిన సంక్షేమ పథకాలు వారి గడప వద్దకే అందుతున్నాయని ఇటువంటి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎన్నడూ లేదని కొనియాడారు ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులతో పాటు గ్రామ సర్పంచులను శాలువాలతో సత్కరించి వారు సాధించిన ప్రతిభా సర్టిఫికెట్లను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు

కెఎల్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన కెఎల్ ప్రవేశ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ సోమవారం విడుదల చేశారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహించే లక్ష్యంతో మూడు విడతలుగా జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసినట్లు ఆయన చెప్పారు. అలాగే పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సు చదివి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలను కూడా విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తమ విద్యా సంస్థలో ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 26 నుంచి మే 5వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ద్వారా ఫీజుల్లో రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను www.kluniversity.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. కౌన్సిలింగ్ పూర్తి వివరాల కోసం 9648229999 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు చెపారు. ఈ సమావేశంలో కెఎల్ ఇంజనీరింగ్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ కన్వీనర్ డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కెబిఎన్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కెబిఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి మహిళలకు వివిధ చేతి వృత్తుల్లో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కమిటీ కార్యాలయ ప్రాంగణంలో శిక్షణా తరగతుల పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారికి డిటిపి, బ్యూటిషియన్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, మెహిందీ డిజైన్స్, ఫుడ్‌రెసెపి, డాన్స్, కంప్యూటర్ కోర్సు (ఫండమెంటల్స్), బాలురకు స్పోకెన్ ఇంగ్లీష్, డాన్స్, వేదిక్ మాథమెటిక్స్,పెయింటింగ్ అండ్ డ్రాయింగ్, సింగింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే బాలికలకు స్పోకెన్ ఇంగ్లీష్, స్పోకెన్ హిందీ, పెయింటింగ్ అండ్ డ్రాయింగ్, వేదిక్ మాథ్‌మెటిక్స్, కంప్యూటర్ బేసిక్స్, డిటిపి, సింగింగ్ తదితర అంశాల్లో శిక్షణా తరగతులను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, అధ్యాపకులు వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ఫ్రీడమ్ ఫెస్ట్-2023

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ నెల 28, 27 తేదీల్లో 'ఫ్రీడమ్ ఫెస్ట్ - 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ చెప్పారు. ఈ సందర్భంగా ఫెస్ట్ పోస్టర్‌ను కళాశాలలోని కమిటీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మకశక్తిని వెలికి తీసేందుకు వర్క్‌షాప్, ఇతర పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెస్పాన్‌వ్ వెబ్ డవలప్‌మెంట్, త్రీడీ ఎనిమేషన్ విత్ బ్లెండర్, డిజైన్ ఎలక్ట్రానిక్ విత్ ప్రిజిటింగ్, ఐడియా ప్రెజంటేషన్, కోడింగ్ చాలెంజ్, మాక్ పార్లమెంట్ తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతాంజలిశాస్త్రి, సీఎస్‌సీ విభాగాధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఏ రవి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంఠ పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ

90 శాతం పూర్తి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వైసిపి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పాలనపై ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలోని తొలి 15 రోజుల్లో కోటి కుటుంబాలు పాల్గొనగా సీఎం జగనన్న పాలనకు మద్దతుగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 90 శాతం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ సాయపాటి రాజు, నాయకులు ఫిరోజ్ ఖాన్, కాశీ కిషోర్, దువ్వల రామకష్ణ, తన్నీరు నాగేంద్ర, మోరే బాబి, శేషం ప్రసాద్, పాటి సాంబ, రామచంద్రుని పేట గ్రామ సర్పంచ్ మద్దుల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత నగరంగా విజయవాడ...

ప్రజాశక్తి-విజయవాడ: మంగళవారం జరిగే ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవంనుపురస్కరించుకొని వియంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ మాట్లాడుతూ మలేరియా రహిత నగరంగా విజయవాడను చేయడానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడానికి మంగళవారం నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని అధికారులను, సిబ్బందిని కోరారు. విజయవాడ నగరంలో ప్రజల సహకారంతో ప్రజారోగ్య విభాగం అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. దోమల నివారణకు వివిధ రూపాల్లో కృషి చేయాలన్నారు. మలేరియా నివారణకు తగిన చర్యలు పాటించి ఇండ్లలోను, ఇంటి చుట్టుప్రక్కల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. దోమ తెరలు వాడాలని, నీటి నిల్వలలో "గంబూషియా" చేపలను పెంచాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకొని సంపూర్ణ చికిత్స తీసుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని" కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం పసుమర్తి లక్ష్మాద్రి రాజారత్నం జ్ఞాపకార్థం వారి మనవడు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు రూ.10,116 పోలంపల్లి గ్రామంలోని సీతారామాంజనేయ దేవస్థానం అభివద్ధికి అందజేసినట్లు అభివద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాటి శ్రీదేవి, ఆలయ అభివద్ధి సభ్యులు దేవిశెట్టి రాంప్రశాంత్, రవికుమార్, పసుమర్తి నరసింహారావు, కంభంపాటి వెంకయ్య, బండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

చిల్లకల్లులో మాట్లాడుతున్న జయచంద్ర

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెరిట్ ప్రదర్శించిన వారికి మండల పరిషత్ అధ్యక్షులు పాలడుగు జోత్స్న అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.వి.రామకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్వరాజ్యం, రాజ్యాంగం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, గ్రామ కార్యదర్శి కనగాల రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టిఎస్ జయచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారి పి.బాలాజీకుమార్ పాల్గొన్నారు. మొత్తం తొమ్మిది అంశాల్లో అవార్డులను బూదవాడ, అన్నవరం, ముక్త్యేశ్వరపురం, గండ్రాయి, మల్కాపురం, ధర్మవరప్పాడు తండా, పోచంపల్లి, షేర్ మహమ్మద్ పేట, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అందుకున్నట్లు జయచంద్ర తెలిపారు. పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.సాంబశివరావు, కె.వి.శ్రీనివాసరావు, బాల సైదా, మాతంగి వేంకటేశ్వరరావు, పెంటి శ్రీనివాసరావు, జి.భూషయ్య, కర్లపాటి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్‌లు లూర్దు మేరీ, ఎ.శ్రీనివాసరావు, గూగులోతు లక్ష్మీ, వై.సూర్యప్రకాష్, గూగులోతు మణి పాల్గొన్నారు. ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగేశ్వరరావు సోమవారం అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అవార్డును ఆంజనేయపురం సర్పంచ్ మామిడి కుటుంబరావు, కార్యదర్శులు రాయల రమేష్, తేనె నరేంద్రలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల భారతి, వెంకటరత్నం పాల్గొన్నారు. ప్రజాశక్తి-నందిగామ: పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 'మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ' విభాగంలో ఐతవరం సర్పంచ్ నాయుడి ఉదయలక్ష్మి, అంబారుపేట సర్పంచ్ ఐలపోగు రమా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జె.సునీత, కార్యదర్శులు జనార్ధన్‌రావు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న ఐతవరం గ్రామ సర్పంచ్

పాతపాడు సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలకు తొమ్మిది అంశాల్లో అవార్డులు అందజేశారు. హరిత గ్రామంగా ఎంపికైన పాతపాడు సర్పంచ్ దేవగిరి సుజాత, ఒంకరరెడ్డి, కార్యదర్శి చెన్నకేశవరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.ఎల్.వి.శేషగిరిరావు, మండల పరిషత్ అధ్యక్షులు చెన్ను ప్రసన్న కుమారి, జెడ్‌పిటిసి సభ్యులు కాకర్లమూడి సువర్ణరాజు, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ యార్యారెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

అవార్డులు అందజేస్తున్న ఇబ్రహీంపట్నం ఎండిఓ

గండ్రాయి గ్రామ పంచాయతీకి పురస్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆరోగ్యకర గ్రామపంచాయతీ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో అవార్డును గండ్రాయి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లూర్దు మేరీ కలెక్టర్ డిల్లీరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జె.సునీత, కార్యదర్శి బి.జగ్గయ్య, కొత్తపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న గండ్రాయి గ్రామ సర్పంచ్

అవార్డు అందుకుంటున్న పాతపాడు సర్పంచ్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలగ్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.